సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం : 22 : మే : 2024



ఆక్వా సాగుపై పరిశీలన

ఆక్వా కల్చర్ సాగును తెలుసుకునేందుకు వియత్నాం, థాయిలాండ్‌లో మన ప్రతినిధి బృందం పర్యటించింది. వీరిలో వడ్డీ రఘురాం నాయుడు ఉన్నారు. 8లో ▸



వనామీ విలవిల

గత వారం రోజులుగా మారిన వాతావరణంతో వనామీ రొయ్యల రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువుల్లో ఆక్సిజన్ శాతం తగ్గిపోవడంతో కలవరపడుతున్నారు. 8లో ▸

దానేశ్వరి జాతర ప్రారంభం

తణుకు రూరల్ దువ్వలో వేంచేసియున్న శ్రీ దానేశ్వరి అమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు.



8లో

న్యూస్‌రీల్

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టరు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో తాగునీటి సరఫరా, విద్యుత్తు సరఫరా, ఉపాధి హామీ పక్కాగా చేస్తున్నామని, కౌంటింగు, లెక్కింపు ఏర్పాట్లును వేగవంతం చేస్తున్నామని కలెక్టరు సుమిత్ కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి తెలిపారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ నుంచి ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ తాగునీటికి ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి చెరువులను, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, మంచినీటి చెరువులు నీటి నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరుతో పాటు డ్వామా పీడీ ఎం.ప్రభాకర రావు, ఆర్‌డబ్ల్యూడెస్ అధికారి బి.వి.వి.నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఇఇ పీర్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఈఏపీ సెట్



భీమవరం డీఎన్నార్ కళాశాలలో ఏపీ ఈఏపీ సెట్‌కు హాజరైన విద్యార్థులు

భీమవరం: పట్టణంలోని మూడు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏపీ ఈఏపీ సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం షిఫ్ట్‌లో 150 మందికి 149 మంది హాజరుకాగా మధ్యాహ్నం షిఫ్ట్‌లో 150 మందికి 147 మంది హాజరయ్యారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం షిఫ్ట్‌లో 175 మందికి 168 మంది మధ్యాహ్నం షిఫ్ట్‌లో 175 మందికి 169 మంది హాజరయ్యారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం షిఫ్ట్‌లో 100 మందికి 97 మంది హాజరుకాగా.. మధ్యాహ్నం షిఫ్ట్‌లో 98 మందికి 92 మంది హాజరయ్యారు.

జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్



జిల్లావ్యాప్తంగా పోలీసుల కార్డన్ సెర్చ్ ఆపరేషన్

భీమవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వేజెండ్ల అజిత చెప్పారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, అనుమానితుల నివాసాల్లో విస్తృతంగా సోదాలు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని పోలీసు స్టేషన్ల సీఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు చేస్తున్నారని అక్రమ మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లు, పశువుల పాకలు, గడ్డి వాములు వంటి ప్రాంతాలలో తనిఖీలు చేసినట్లు ఎస్పీ అజిత చెప్పారు.

జగన్నాథుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



స్వామివారి విగ్రహాలకు పూజలు

ముదినేపల్లి రూరల్: రెండో పూరీగా ప్రసిద్ధి చెందిన వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా స్వామి, అమ్మవార్లను పెండికుమారుడు, పెండ్లికుమార్తెలుగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో తొలుత శ్రీసుభద్ర బలరామసహిత శ్రీజగన్నాథస్వామి విగ్రహాలకు పూజలు చేసిన అనంతరం రుక్మిణి, సత్యభామలను పెండికుమార్తెలుగా, వేణుగోపాలుడిని పెండ్లికుమారుడిగా అలంకరించారు. బుధవారం రాత్రి ఎదుర్కోలు సన్నాహం అనంతరం కల్యాణం నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలిపారు.

బడి తెరిచిన రోజే పుస్తకాలు

ఉపాధ్యాయుడు బోధించాలన్నా.. విద్యార్థి పాఠం నేర్చుకోవాలన్నా పాఠ్య పుస్తకం తప్పనిసరి. గత టీడీపీ ప్రభుత్వంలో సగం విద్యాసంవత్సరం ముగిసినా పూర్తిస్థాయిలో ప్రభుత్వ బడులకు పాఠ్య పుస్తకాలు అందని పరిస్థితి. 2019 ఎన్నికల్లో సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలనే మార్చేశారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. గత నాలుగేళ్లుగా పాఠశాలలు తెరిచిన రోజునే జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, టై, బెల్టు, షూ తదితర సామగ్రి అందజేస్తూ వచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఏటా మాదిరిగానే ఈ ఏడాది పాఠశాలలు తెరిచే జూన్ 12వ తేదీన పుస్తకాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు.

- 8, 9, 10 తరగతులకు నేరుగా పాఠశాలలకే పాఠ్యపుస్తకాలు
- మిగిలిన తరగతులకు మండల పాయింట్లకు సరఫరా
- ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పుస్తకాల పంపిణీ
- ఉమ్మడి జిల్లాకు మొత్తం అవసరమైన పుస్తకాలు 25.31 లక్షలు



భీమవరానికి చేరిన పాఠ్య పుస్తకాల స్టాక్

సాక్షి, భీమవరం: పేదల విద్యకు పెద్దపీట వేసిన జగన్ సర్కార్ ఎన్నికల వేళ విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టింది. ఏటా మాదిరిగానే పాఠశాలలు తెరిచిన రోజునే పుస్తకాల పంపిణీకి ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరుకుంటున్నాయి. పుస్తకాల పంపిణీని మరింత సరళతరం చేస్తూ 8, 9, 10 తరగతుల పుస్తకాలు నేరుగా పాఠశాలలకు, మిగిలిన తరగతులకు సంబంధించినవి మండల పాయింట్లకు చేరుతున్నాయి.

నేరుగా పాఠశాలలకే పాఠ్యపుస్తకాలు

పునర్విభజనలో భాగంగా కృష్ణా జిల్లా నుంచి ఏలూరులో విలీనమైన ఆగిరిపల్లి, చాట్రాయి, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, నూజివీడు, కుక్కునూరు మండలాలతో కలిపి ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పుస్తకాల పంపిణీకి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1,372 ఉండగా 1,13,584 మంది విద్యార్థులు ఉన్నారు. ఏలూరు జిల్లాలో 1818 పాఠశాలలకు 1,46,361 మంది విద్యార్థులున్నారు. మొత్తం 25,31,296 పాఠ్యపుస్తకాలు అవసరమని గుర్తించారు. గత విద్యాసంవత్సరం వరకు ప్రింటింగ్ ప్రెస్ నుంచి ఉమ్మడి జిల్లా పరిధిలోని తాడేపల్లిగూడెంలో స్టాక్ పాయింట్‌కు పుస్తకాలు చేరేవి. అక్కడి నుంచి ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా మండల స్టాక్ పాయింట్లకు సరఫరా చేసేవారు. పుస్తక సరఫరా మరింత సరళతరం చేస్తూ 7, 8, 9 తరగతుల పాఠ్యపుస్తకాలను ముద్రణ కేంద్రం నుంచి నేరుగా మండల స్టాక్ పాయింట్‌లు, అక్కడి నుంచి పాఠశాలలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు 7, 8, 9 తరగతుల విద్యార్థులకు 13,29,104 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా మండల స్టాక్ పాయింట్లకు సరఫరా ప్రారంభమైంది. 1 నుంచి 7వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు 12,02,192 పాఠ్యపుస్తకాలకు తాడేపల్లిగూడెంలోని స్టాక్ పాయింట్‌కు ఇప్పటికే 3,76,347 పాఠ్యపుస్తకాలు చేరుకోగా మండల స్టాక్ పాయింట్లకు సరఫరా చేపట్టారు. రెండురోజుల క్రితం 65,776 పాఠ్యపుస్తకాలను తాడేపల్లిగూడెం, తణుకు, భీమడోలు, ఉంగుటూరు మండలాలకు అందజేశారు. జూన్ మొదటి వారం నాటికి లక్ష్యానికి అనుగుణంగా పాఠ్య పుస్తకాలు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైన రోజున విద్యార్థుల చేతికి విద్యాకానుక-5 అందజేసేందుకు విద్యాశాఖ కృషి చేస్తోంది. ఆ దిశగా స్టాక్ పాయింట్లకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు ఎంత మేరకు వచ్చాయి. ఇంకా ఎన్ని రావాలనే విషయమై సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠ్యపుస్తకాలపై నిరంతర సమీక్షలు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు చేరేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

10వ తరగతికి సెమిస్టర్ విధానం

విద్యార్థుల వెన్నెముకపై భారం పడకుండా సెమిస్టర్ విధానాన్ని అమలుచేస్తున్నారు. గత విద్యాసంవత్సరంలో 1–9వ తరగతి వరకు ఈ విధానాన్ని అమలుచేయగా ఈ విద్యాసంవత్సరం నుంచి 10వ తరగతికి విస్తరించారు. గణితం, సైన్స్ సబ్జెక్టులను రెండు సెమిస్టర్లుగా విడదీశారు. సిలబస్ మొత్తాన్ని జూన్ నుంచి అక్టోబరు వరకు సెమిస్టర్-1, నవంబరు నుంచి మార్చి వరకు సెమిస్టర్-2గా విభజించారు. 1 నుంచి 10వ తరగతి వరకు బైలింగువల్ అమలుచేస్తున్నారు. ఈ విధానంలో పాఠ్యాంశాన్ని ఒక పేజీలో తెలుగు, ఒక పేజీలో ఇంగ్లీషులో ఇవ్వడం వలన విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది. విద్యార్థులను ఆకట్టుకునేలా పాఠ్యపుస్తకం కవర్‌పేజీలను తీర్చిదిద్దారు. పుస్తకాలపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. పాఠ్యాంశానికి సంబంధించి అదనపు సమాచారం పొందేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడుతుందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు.

దైవారాధనలో సంతృప్తి

మండలి ఛైర్మన్ మోషేన్ రాజు



వేదాశీర్వచనం పొందుతున్న మండలి ఛైర్మన్ మోషేన్ రాజు

భీమవరం (ప్రకాశంచౌక్): దైవరాధనలోనే సంతృప్తి ఉందని, మతాలు, కులాలకు కొన్ని సంప్రదాయాలు ఉంటాయని, ఏదైనా ముఖ్య మార్గం ఒక్కటేనని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న అతిరాత్ర మహోత్సవంలో భాగంగా చండీయాగం, రుద్రాభిషేకం, చండీ పారాయణం, లక్ష్మీ గణపతి మూలమంత్ర జపం, వేద పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మోషేన్ రాజు మాట్లాడుతూ మనిషి జీవించి ఉన్నంతకాలం చేసిన మంచి పనులే ధరిత్రిపై నిలిచిపోతాయని అన్నారు. ఇలాంటి అతిరాత్ర యాగాలను భీమవరంలో నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. యజ్ఞ కర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ 33 కోట్ల దేవతలకు హవిర్భాగాలు ఇవ్వాలంటే మానవ మాత్రులైన మనకు సాధ్యం కాదని, ఇలాంటి యజ్ఞం ద్వారా సాధ్యమని అన్నారు. యజ్ఞ పర్యవేక్షకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, నడింపల్లి బంగార్రాజు, నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ 300 మంది దంపతులు యజ్ఞ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారని, సుమారు 2 వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని అన్నారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ సుమిత్ కుమార్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): జూన్ 4న నిర్వహించే కౌంటింగ్‌లో రిటర్నింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరంలో ఎస్పీ వేజెండ్ల అజితతో కలిసి కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు, బందోబస్తుపై సమీక్షించారు. సుమిత్ కుమార్ మాట్లాడుతూ విష్ణు కాలేజ్ ఆవరణలోకి ఎలాంటి వాహనాలు అనుమతించడం లేదని, కాలేజీ వెలుపల మాత్రమే పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఉదయం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపునకు సంబంధించి కార్యచరణ సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది తప్ప మిగతా ఎవరినీ కౌంటింగ్ ప్రాంతంలోకి అనుమతించరాదన్నారు. ఓట్ల లెక్కింపునకు సరిపడా సిబ్బంది నియామకం చేపట్టాలన్నారు. మీడియా సెంటర్‌కు ప్రత్యేక హాల్, వసతులు, టెలిఫోన్, ఇంటర్నెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఏ నిర్ణయం తీసుకుంటారో అదే తుది నిర్ణయమని చెప్పారు. రౌండ్ల వారి సమాచారం అందించడంతోపాటు, ఇతర ముఖ్యమైన ప్రకటనలకు కౌంటింగ్ హాల్లో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు నియామక ఉత్తర్వులు, టేబుల్ కేటాయింపులు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రతా ఏర్పాట్ల నేపథ్యంలో ఈవీఎంల రవాణా కోసం బారికేడ్‌లు ఏర్పాటు చేసుకోవడం, ప్రవేశ ద్వారం, మళ్లింపు కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. బాణాసంచ తయారీ, రవాణా, వినియోగంపై జిల్లా వ్యాప్తంగా నిషేధాజ్ఞలు ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ప్రవీణ్ ఆదిత్య, రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ నాటికగా 'క్షేత్రం'

భీమవరం: భీమవరం పట్టణంలో కళారంజని నాటక అకాడమీ 13వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని సోమేశ్వర, జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి తెలుగు నాటికల పోటీల్లో గుంటూరు ఆరాధన ఆర్ట్స్ అకాడమీ ప్రదర్శించిన ×క్షేత్రం౯ నాటిక ప్రథమ బహుమతి గెల్చుకుంది. వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ప్రదర్శించిన ×రాత౯ ద్వితీయ, పాలకొల్లు నటీనట సంక్షేమ సమాఖ్య ప్రదర్శించిన ×అనూహ్యం౯ తృతీయ బహుమతి గెల్చుకున్నాయి. జ్యూరీ ప్రదర్శనగా గుంటూరు శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ ప్రదర్శించిన ×నాలోన నీవే౯ ఎంపికకాగా, క్షేత్రం నాటిక రచయిత ఆకురాతి శిల్ప ఉత్తమ రచయితగా, అనూహ్యం నాటికకు దర్శకత్వం వహించిన కత్తుల రామ్మోహనరావు ఉత్తమ దర్శకుడిగా, జీబీ మనోహర్ ఉత్తమ నటుడిగా, సరిత ఉత్తమ నటిగా, కావూరి సత్యనారాయణ ఉత్తమ సహాయనటుడిగా బహుమతులు అందుకున్నారు. ఉత్తమ హాస్యనటుడిగా కేఎస్ ప్రకాశరావు, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎంపీ రాజర్షి, ఉత్తమ క్యారెక్టర్ నటిగా జ్యోతిరాణి తదితరులు ఎంపికయ్యారు.పోటీలకు న్యాయనిర్ణేతలు గంటా రామ్మోహనరావు, మామిడిపల్లి సత్యనారాయణ, అల్లు రామకృష్ణ వ్యవహరించారు. విజేతలకు నల్లం వెంకటకృష్ణ నాగేశ్వరరావు, జవ్వాది దాశరథి శ్రీనివాస్, మెంటే పూర్ణచంద్రరావు, ఎం.సీ. తారాంప్రసాద్, గుండా రామకృష్ణ, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, మాదిరెడ్డి శ్రీనివాస్, కత్తుల రామ్మోహనరావు బహుమతులు అందచేశారు.



నాటికల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు

భీమవరం: జిల్లాలో పశు సంరక్షణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ వేజెండ్ల అజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతువుల అక్రమ రవాణా, గోవధకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జంతు సంరక్షణకు సంబంధించి జిల్లా ప్రత్యేక పర్యవేక్షకుడిగా దిశ డీఎస్పీ ఎస్.మురళీ కృష్ణ వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జంతు హింస రవాణాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పెండ్లి కుమారుడిగా మీసాల వెంకన్న

కై కలూరు: మీసాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కైకలూరు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. స్వామివారిని పెళ్లి కుమారుడిగా, అమ్మవారిని పెళ్లి కుమార్తెగా పురోహితులు అలంకరించారు. అనంతరం సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. సాయంత్రం విశ్వక్సేన పూజ, అంకురార్పణ, ధ్వజ ఆరోహణ నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిగాయి. బుధవారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతోందని ఆలయ ఈవో వీఎన్‌కే శేఖర్ చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించి తీర్థప్రసాదం స్వీకరించాలని కోరారు.



దేవాలయంలో నరసింహ హోమం

చకచకా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం



ఖమ్మం -దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు



తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య పూర్తి కావొచ్చిన వంతెనలు

చింతలపూడి: జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంతో రవాణా సదుపాయాలు మెరుగుపడనున్నాయి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు 2022 ఫిబ్రవరిలో ఈ జాతీయ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఖమ్మం–రాజమండ్రి మధ్య 220 కిలోమీటర్ల దూరం ఉండగా.. దీనిని 162.126 కిలోమీటర్లకు తగ్గించడానికి భారతమాల ప్రాజెక్టులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ రహదారిని నిర్మిస్తోంది. గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.4,609 కోట్లకు అంచనాలు తయారు చేసింది. 70 మీటర్ల వెడల్పుతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ రహదారిని వర్గీకరించారు. ఈ రహదారి కోసం మొత్తం 1,411 ఎకరాల భూమి అవసరం కాగా.. అందులో 114 ఎకరాలు ప్రభుత్వ భూమి, 1,297 ఎకరాలు రైతుల నుంచి సేకరించారు. ఖమ్మం జిల్లా కృష్ణాపురం, తుంబూరు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి ఈ జాతీయ రహదారి ప్రవేశిస్తుంది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 5 ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టారు. ఏలూరు జిల్లాలో 72 కిలోమీటర్ల మేర ఈ జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నారు. జిల్లాలో రెండు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును పూణేకు చెందిన బెకం ఇన్‌ఫ్రా చేపట్టింది. ప్రస్తుతం రహదారి పనులు శరవేగంగా చేపడుతున్నారు. 162 కిలోమీటర్ల నిడివి ఉన్న ఈ రహదారిలో 8 నుంచి 10 ఇంటర్ ఛేంజ్ పాయింట్లు ఉంటాయి. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో కార్లు, 100 కిలోమీటర్ల వేగంతో భారీ వాహనాలు ప్రయాణించేలా నిర్మాణం చేపడుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించారు. కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి ఈ ప్రాజెక్టు వల్ల ప్రయోజనాలను వివరించడమే కాక తెలంగాణతో కాకినాడ పోర్టును అనుసంధానం చేయడానికి ఈ ప్రాజెక్టు కీలకమైందని కేంద్రం పెద్దలను ఒప్పించారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు సైతం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు మెరుగైన పరిహారం అందించడంలో కీలకంగా వ్యవహరించారు. రెండేళ్లలో హైవే నిర్మాణం పూర్తి చేయడానికి పనుల వేగాన్ని పెంచారు. చింతలపూడి మండలం, రేచర్ల నుంచి గుర్వాయిగూడెం వరకు 4 లేన్ల రహదారి నిర్మాణానికి 569.37 కోట్లు, గుర్వాయిగూడెం నుంచి దేవరపల్లి వరకు రూ.711.94 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం జిల్లాలో పనులు వేగంగా జరుగుతున్నాయి.

రవాణా రంగం అభివృద్ధి



గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే జిల్లాలోని మెట్ట ప్రాంతంమైన చింతలపూడి, పోలవరం, నియోజకవర్గాలు రవాణాపరంగా అభివృద్ధి చెందుతాయి. హైదరాబాద్, విశాఖపట్నానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో అటు జిల్లా కేంద్రం ఏలూరు నుంచి చింతలపూడి, ఏలూరు, జంగారెడ్డిగూడెం పట్టణాల మీదుగా దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పెరుగుతాయి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

– కోటగిరి శ్రీధర్‌బాబు, ఏలూరు ఎంపీ



క్లుప్తంగా

దానేశ్వరి జాతర ప్రారంభం


దువ్వ దానేశ్వరి అమ్మవారు

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో వేంచేసియున్న శ్రీ దానేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవాలను మంగళవారం ఆలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణలో అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దానేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా ఈనెల 21వ తేదీ రాత్రి అత్తిలి మండలం వరిఘేడులో, ఈనెల 23వ తేదీ రాత్రి దువ్వ గ్రామంలో అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహిస్తారని ఆలయ ఈవో ముత్యాల సత్యనారాయణ తెలిపారు.

కిటకిటలాడిన మద్ది క్షేత్రం


మద్దిక్షేత్రంలో భక్తులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. మంగళవారం ఒక్కరోజు రూ.2,09,476 ఆదాయం వచ్చిందని, 1300 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు చెప్పారు. భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

వనామీ విలవిల

- వాతావరణంలో మార్పుతో ఆక్వా రైతుల బెంబేలు
- చెరువుల్లో తగ్గిపోతున్న ఆక్సిజన్ శాతం
- రొయ్య పిల్లకు వైరస్‌లు సోకడంతో తీవ్ర నష్టం


గొల్లవానితిప్పలో రొయ్యల చెరువులో ఏరియేటర్లు తిప్పుతున్న దృశ్యం

భీమవరం అర్బన్: నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా గత వారం రోజులుగా మారిన వాతావరణంతో వనామీ రొయ్యలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో వెంప, కొత్తపూసలమర్రు, అనాకోడేరు, కొత్తపూసలమర్రు, గూట్లపాడు, గొల్లవానితిప్ప, దొంగపిండి, నాగిడిపాలెం, లోసరి, తోకతిప్ప తదితర గ్రామాలలో సుమారు 7 వేల ఎకరాలల్లో వనామీ రొయ్యను సాగు చేస్తున్నారు. సీడ్ దశ నుంచి 30 కౌంట్ వరకు చెరువులలో ప్రస్తుతం 60 శాతం వరకు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రతి ఏటా వేసవి రొయ్యల పెంపకానికి అనుకూలం కావడంతో భారీ ఆశలతో పెంపకం సాగిస్తున్నారు. ఈ ఏడాది మే నెలలో మొదటి వారం నుంచే చెదురు మదురు వర్షాలు పడటంతో ఆకాశం మేఘావృతం కావడం రైతులకు వాతావరణం అనుకూలించకపోవడంతో రైతుల్లో కలవరం మొదలైంది. అంతేకాకుండా చెరువులలో ఆక్సిజన్ శాతం పడిపోవడం, ఎండలతో చెరువుల అడుగుభాగం పీడనం పెరిగిపోవడంతో రొయ్యలకు విబ్రియో, వైట్ స్పాట్, వైట్ గట్ తదితర వ్యాధులు సీడ్ దశ నుంచి వ్యాప్తి చెందడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఇలాగే మరో రెండు, మూడు రోజులు వర్షాలు పడితే కోట్లాది రూపాయలు నష్టం వస్తుందని రొయ్య రైతులు భయాందోళన చెందుతున్నారు. చెరువులలో ఆక్సిజన్ శాతంలో హెచ్చుతగ్గులను నియంత్రించేందుకు నిరంతరం ఏరియేటర్లు తిప్పుతున్నామని వాపోతున్నారు.


గూట్లపాడులో వైరస్ సోకిన రొయ్యలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

రొయ్యలకు ప్రబలుతున్న వైరస్‌లు

మే నెల మొదటి వారం నుంచి వర్షాలు పడటం, ఆకాశం మేఘావృతం అవడం, ఎండలతో ఉక్కబోతతో చెరువులలో వనామీ రొయ్య పిల్లలకు వైట్ స్పాట్, విబ్రియో వంటి వైరస్‌లు సోకడంతో నెల రోజులు లోపే మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు చెబుతున్నారు. అంతేకాకుండా వేసవిలో ధరలు పతనం కావడంతో కొంతమంది రైతులు ప్రత్యామ్నాయ మార్గాలైన పండుగొప్ప, శీలావతి చేపల పెంపకం సాగిస్తున్నారు.

ప్రస్తుతం రొయ్య ధర ఇలా..

ప్రస్తుత రొయ్య ధరలు ఇలా ఉన్నాయి. 100 కౌంట్ రూ.180, 90 కౌంట్ 185, 80 కౌంట్ 190, 70 కౌంట్ 220, 60 కౌంట్ 245, 50 కౌంట్ 255, 45 కౌంట్ 280, 40 కౌంట్ 310, 30 కౌంట్ 400 ఉన్నాయి. రొయ్యలు కొనుగోలులో దూరాన్ని బట్టి, టన్నేజీని బట్టి ధరలు రూ.30 నుంచి 60 వరకు కొనుగోలు చేస్తున్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు.

ధరలు ఎప్పుడూ ఒకేలా ఉండేలా చూడాలి

రొయ్యలకు వేసే 25 కేజీల బస్తా మేత ధర రూ.2,100లకు చేరింది. ఎండాకాలం సీజన్‌లో రొయ్యల ధరలు అమాంతం తగ్గించేస్తున్నారు. అన్ సీజన్‌లో రొయ్యల ధరలు పెంచుతున్నారు. వనామీ పెంపకంలో ఎక్కువ నష్టాలు వస్తున్నాయి. సన్నచిన్న కారు రైతులు చేపల పెంపకం చేస్తున్నారు. ఎప్పుడూ ఒకేలా రొయ్యల ధరలు ఉండేలా చూసి రైతులను ఆదుకోవాలి. – **జి.రమేష్ కుమార్, రైతు, గూట్లపాడు రేవు**

డ్రెయిన్‌లో పూడిక తొలగింపు


పాలకోడేరు మెయిన్ రోడ్డు వద్ద డ్రెయిన్‌లో పూడిక తొలగించి బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది

సాక్షి స్పందన

పాలకోడేరు: పాలకోడేరులోని ప్రధాన రహదారిపై మురుగునీరు తొలగేలా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో పూడిక తొలగించడంతో సమస్య పరిష్కారమైంది. 'రోడ్డుపైనే మురుగు నీరు' అనే శీర్షికతో మంగళవారం 'సాక్షి'లో ప్రచురితమైన వార్తపై మండల విస్తరణ అధికారి ఆంజనేయులు బుధవారం స్పందించి సంబంధిత సిబ్బందిని సమస్య పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిబ్బంది గ్రామంలోని ప్రధాన రహదారిలో ఉన్న డ్రెయిన్‌లో పూడిక తొలగించి శుభ్రం చేశారు. రోడ్డుపై బ్లీచింగ్ చల్లారు. దీంతో స్థానికులు సమస్య పరిష్కారం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి


గట్టిం మాణిక్యాలరావుకు వినతిపత్రం ఇస్తున్న ఉర్ల నవీన్ తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు అక్కడ ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం గట్టిం కార్యాలయం వద్ద గల్ఫ్ హెల్ప్ కార్యక్రమం జరిగింది. తాడేపల్లిగూడెం మండలం కుంచెనపల్లి గ్రామానికి చెందిన ఉర్ల ఆశ జీవనోపాధి కోసం ఖతర్ దేశానికి వెళ్ళగా అక్కడ అనారోగ్యానికి గురైయారు. ఖత్తర్‌లో ఉన్న యజమానులు భోజనం కూడా పెట్టడం లేదని, ఆమెకు ఇతర సమస్యలు ఉన్నాయని భర్త ఉర్ల నవీన్ గట్టింనకు తెలియజేశారు. తన భార్యను ఇండియాకు రప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మాణిక్యాలరావు మాట్లాడుతూ ఆశను ఇండియాకు రప్పించేందుకు తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని వివరించారు.

వియత్నాం, థాయిలాండ్ తరహాలో ఆక్వా సాగు

- రాష్ట్రంలో అధిక దిగుబడి, నాణ్యత పెంపే లక్ష్యం
- ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం


వియత్నాం, థాయిలాండ్ దేశాలలో పర్యటించిన వడ్డి రఘురాం నాయుడు బృందం

తాడేపల్లిగూడెం: ఆసియాలోని వియత్నాం, థాయిలాండ్ దేశాలలో ఆక్వా కల్చర్ సాగుకు సంబంధించి కొత్త విధానాలు, నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన నిమిత్తం భారతదేశంలోని ప్రాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం పర్యటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ తరుపున పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నుంచి ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ (స్టేట్ క్యాబినెట్ ర్యాంక్), ఏపీ స్టేట్ ప్రాన్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు వడ్డి రఘురాం నాయుడు పర్యటించారు. ఈ నెల 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు ప్రాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో పాల్గొన్నారు. రొయ్య సాగులో ఆయా దేశాలలో అవలంభిస్తున్న సాగు పద్ధతులు, రొయ్య ఎగుమతులలో సాధారణంగా చేసే ఐస్ కిల్లింగ్ ప్రక్రియను అధిగమించి సుమారు 16 గంటల వరకు రొయ్యలు బతికి ఉండేలా చేస్తున్న రొయ్య ఎయిర్ ప్యాకింగ్ ప్రక్రియపై అధ్యయనం చేశారు. అదే విధంగా సముద్ర మధ్యభాగంలోని ఐల్యాండ్‌లలో ప్రత్యేకంగా రొయ్య సాగు చేసే విధానాలపై, సాగు విధానంలో నూతనంగా ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకున్నారు. రొయ్య దిగుబడి పెంచేందుకు ఆయా దేశాల్లోని బయోటెక్, సిల్వర్ సీ ఆక్వాకల్చర్ కంపెనీల ప్రతినిధులతో అవగాహన సమావేశాల్లో పాల్గొన్నారు. వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్వా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగానే రాష్ట్ర ఆక్వా కల్చర్ ప్రతినిధిగా విదేశీ పర్యటనకు వెళ్లినట్లు చెప్పారు. వియత్నాం, థాయిలాండ్ దేశాలలో అవలంభిస్తున్న రొయ్య సాగు అలాగే నూతన విధానాలను అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా రైతులకు మరింత దిగుబడి పెంచేందుకు అందుబాటులో తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకు ఎంతగానో సహకరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాష్ట్ర ఆక్వారంగ రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, ఏలూరు

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినప్పటికీ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున, సదరు బంగారు నగలు ది. 07-06-2024, శుక్రవారం, సాయంత్రం 04.00 గంటలకు సంబంధిత శాఖల ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమచేయబడును. వేలములో పాల్గొనదలచినవారు ది. 07-06-2024 మధ్యాహ్నం 02.00 గంటలలోపు తమ గుర్తింపు పత్రముల తోపాటు రూ. 10,000/- ధరావత్తుగా చెల్లించవలెను. [illegible]

క్రమ సం.	లోను ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	మొత్తం తూకం గ్రాములలో
	దూబచర్ల శాఖ (19681) - ఫోన్: 9653619681		
1.	196830100088245	దాసరి రాధాకృష్ణ	46.00
	కొవ్వూరు శాఖ (03181) - ఫోన్: 9321503181		
1.	031816540003372	మీసాల శివ కుమార్	39.00
2.	031816540004000	మీసాల శివ కుమార్	32.00
3.	031816540004001	మీసాల శివ కుమార్	22.00
	రామచంద్రరావుపేట శాఖ (04681) - ఫోన్: 8356804681		
1.	046816630000031	కేదారి కొండలరావు	154.00
2.	046816540000113	దుగ్గిరాల సాయి ప్రమోద్	16.00
	కామయ్యపాలెం శాఖ (06451) - ఫోన్: 9324506451		
1.	064516540002011	మింటా నాగేశ్వరరావు	28.50
2.	064516540002012	కొప్పుల సత్యనారాయణ	14.30
3.	064516540002013	కొప్పుల సత్యనారాయణ	08.00
	దేవరపల్లి శాఖ (62060) - ఫోన్: 8369262060		
1.	620606540035526	పైడికొండల వీరభద్రరావు	19.50
2.	620606540028695	వెంపటి మణి కోటేశ్వరరావు	22.00
3.	620606540034530	కోరపాటి నాగమణి	19.60
4.	217416540003117	ఆదేపల్లి రామకృష్ణ గంగాధరయ్య	14.70
5.	620606540020208	పిచ్చికల వీర వెంకట సత్యనారాయణ	40.00
	ఏలూరు పవర్‌పేట శాఖ (03202) - ఫోన్: 9321503202		
1.	032026540001628	మాతేటి రాఘవమ్మ	24.00
2.	032026540001629	మాతేటి రాఘవమ్మ	28.00
3.	032026540001717	చింతాబత్తిన రాజారామ్మోహనరావు	65.10
4.	032026540001899	చింతాబత్తిన రాజారామ్మోహనరావు	48.60
5.	032026540002696	నందిగం ప్రశాంత్	16.60
6.	032026540002713	నందిగం ప్రశాంత్	23.90
7.	032026540002718	నందిగం ప్రశాంత్	68.80
8.	032026630000506	నందిగం ప్రశాంత్	33.00

తేది. 21-05-2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఏలూరు

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

టి.నరసాపురం: గండిగూడెం గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై దుర్గా మహేశ్వరరావు బుధవారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గండిగూడెం గ్రామంలో సారా విక్రయాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంతో సిబ్బందితో కలిసి మంగళవారం ఎస్సై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన సాయిల వెంకటరమణ సారా విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని చింతలపూడి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

ఆలోచింపజేసిన 'రాత' నాటిక


పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న నిర్వాహకులు


రాత నాటికలో ఓ దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో మంగళవారం నిర్వహించిన 31వ ఉగాది నాటికల పోటీలు ఆహుతులను ఆలోచింపజేస్తున్నాయి. బ్రహ్మ రాసిన తలరాత ప్రధాన ఇతివృత్తంగా సాగిన రాత నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. వెలగలేరు ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో రచన, దర్శకత్వం పోలుదాసు శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ నాటికను ప్రదర్శించారు. జననివాసాల మధ్య ప్రమాదకర పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం మానవాళి ఆరోగ్యాన్ని హరించివేస్తుంది. నాటికలో కాలుష్యం వల్ల తల్లి చనిపోతే, అదే కాలుష్యం బిడ్డ స్వప్నికను కూడా అనారోగ్యానికి గురి చేసే పరిస్థితిలో ఉంటుంది. స్వప్నిక తనకు వచ్చిన కలలో బ్రహ్మను కలిసి ఎందుకు తనకు అనారోగ్య పరిస్థితులు కల్పించావని ప్రశ్నిస్తుంది? బ్రహ్మ కల్పించుకుని నా రాతలు బాగానే ఉంటాయి.. మానవుని చేష్టలే అతని వినాశానికి కారణమని చెప్పడం వంటి సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. నేడు నివాస ప్రాంతాల మధ్య ప్రమాదకర పరిశ్రమలు, కాలుష్యానికి కారణమైన కర్మాగారాలు వద్దని నాటిక నినదించింది. కాలుష్య కోరల్లో తల్లితో పాటు కుమార్తె కాలం చేస్తుంది. నివాస ప్రాంతాల్లో పారిశ్రామిక కాలుష్యం ప్రధాన ఇతివృత్తంగా నాటిక సాగిన ఈ నాటికలోని సందేశం ప్రేక్షకులను ఆలోచింపచేసింది. నాటికలను బీవీఆర్ వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, పైలు శ్రీనివాస్ పర్యవేక్షించారు. నృత్య పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, సత్కారాలు చేశారు. పుర ప్రముఖులు, కళాకారులు, సాహితీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర


బుట్టాయగూడెం నుంచి మద్దిక్షేత్రానికి పాదయాత్రగా వెళుతున్న యువకులు

బుట్టాయగూడెం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి కావాలని, పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి గెలుపొందడంతోపాటు మంత్రి పదవి రావాలని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ గెలవాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకుల బృందం మంగళవారం బుట్టాయగూడెం మండలం నిమ్మలగూడెం నుంచి మద్ది ఆంజనేయస్వామి ఆలయం వరకూ పాదయాత్ర చేశారు. బగ్గి దినేష్ ఆధ్వర్యంలో 10 మంది యువకులు సుమారు 28 కిలోమీటర్ల మేర చెప్పులు లేకుండా కాలినడన మద్దికి నడుచుకుంటూ వెళ్లారు. 2019 ఎన్నికల్లో కూడా దినేష్ ఇదే తరహాలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రెండోసారి వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమికి భంగపాటు తప్పదన్నారు. పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మితో పాటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ కూడా అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మంగి రాజు, సమ్మంగి శ్రీను, సమ్మంగి గంగాధర్, ఎస్‌కే అసి, ఎస్‌కే రఫీ, పి.రామకృష్ణ, మాల్చి గంగిరెడ్డి, బి.రాజు, కోరం సుభాష్, కోరం బద్రి, కుమ్మా రాజు పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్స్ షాపు యజమానిపై కేసు


లోకుమూడిలో కూల్‌డ్రింక్ షాపులో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

మండవల్లి: లోకుమూడిలో అనుమతులు లేని కూల్‌డ్రింక్ షాపుపై విజిలెన్స్ అధికారులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో కాగిత రామకృష్ణకు చెందిన కూల్‌డ్రింక్ షాపులో అనుమతులు లేకుండా కూల్‌డ్రింక్స్ తయారు చేస్తున్నట్లు ఏలూరు రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అందిన సమాచారం నేపథ్యంలో మంగళవారం కూల్‌డ్రింక్ షాపులో తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా వినియోగిస్తున్న ఎసెన్సు, ఇతర సామగ్రిని పరిశీలించగా కూల్‌డ్రింక్ తయారు చేయడానికి అనుమతులు తీసుకోలేదని, గడువు తీరిన పానీయాలు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించారు. తూనికలు, కొలతలకు సంబంధించిన అనుమతులు లేనట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. విజిలెన్స్ డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ యూజే విల్సన్, ఫుడ్ సేఫ్టీ అధికారి రామరాజు, తూనికలు కొలతల శాఖ అధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500rs. మీ పేరు, కాల్ / వాట్సప్ చేయగలరు. 9502615217 [G-8890]

■ మా కంపెని కొరకు 80మంది స్త్రీ,60మంది పురుషులు & టెలికాలర్స్ (F) అర్జెంటుగా కావలెను. ఫ్రీ రూం+భోజనం +జీతం: 24,000/- వరకు. డైరెక్ట్ జాబ్, స్పాట్ జాయినింగ్. ఫోన్:7799087387 [HA-10856]

■ కష్టలేస్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/పురుషులు ఆయా,నర్సులు,వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం. HYD. ఫోన్: 8317512135 [HA-150]

■ శ్రీ కృష్ణ సుజికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అనుభవం కలిగిన సేల్స్ మేనేజర్స్ మరియు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: 93907 67553 మెయిల్...slkacc7@gmail.com [P-76]

■ Wanted B.Com / M.Com / MBA Finance / CA IPCC Dropouts to be work as Field Executive in Eluru in a reputed audit firm. Interested persons (male only) contact no 70135 11502 for further information or mail to kowthahr@gmail.com [B-077]

సినిమా వార్తల కోసం లాగ్ఆన్ అవ్వండి www.sakshi.com



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHAITANYA GODAVARI GRAMEENA BANK
(A Government Undertaking Sponsored by Union Bank of India)
HEAD OFFICE :: RAGHU MANSION, 4/1, BRODIPET, GUNTUR - 522002, A.P. www.cggb.in

Deposits ₹10028.92 Crore 17.18%
Advances ₹11415.15 Crore 26.51%
Aggregate Business ₹21444.07 Crore 21.96%
Operating Profit ₹356.38 Crore 11.11%
Net Profit After Tax ₹251.91 Crore 8.42%
Net Worth ₹1252.53 Crore 25.18%
Net NPA NIL
BEST REGIONAL RURAL BANK - WINNER under "MSME BANKING EXCELLENCE AWARDS, 2023"
WINNER of SKOCH Corporate Excellence GOLD Award for performance in Financial Inclusion under BFSI (Banking, Financial Services & Insurance Sectors) category in 97th SKOCH Summit – March 2024

FORM-A
BALANCE SHEET AS ON 31st MARCH 2024

Rs. in '000

PARTICULARS	SCHEDULE	31.03.2024	31.03.2023
CAPITAL & LIABILITIES			
Capital	1	74422	74422
Reserves and Surplus	2	12450862	9931715
Deposits	3	100289209	85587771
Borrowings	4	45995436	37599377
Other Liabilities and Provisions	5	2367634	2430959
TOTAL		161177563	135624244
ASSETS			
Cash and Balances with Reserve Bank of India	6	7710215	6197523
Balance with banks and money at call and short notice	7	14948465	19579092
Investments	8	21219220	16640335
Advances*	9	113377897	89663396
Fixed Assets	10	263100	264525
Other Assets	11	3658666	3279373
TOTAL		161177563	135624244
Contingent Liabilities	12	381268	372005
Bills for Collection		466617	148837

*Advances are netted of IBPC of Rs. 1000 crore as on 31.03.2024 and Rs. 800 crore as on 31.03.2023

FORM-B
PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31st MARCH 2024

Rs in '000

PARTICULARS	SCHEDULE	31.03.2024	31.03.2023
1. INCOME			
Interest Earned	13	13288120	10434409
Other Income	14	1778016	1582849
TOTAL		15066136	12017258
2. EXPENDITURE			
Interest Expended	15	8809748	5926772
Operating Expenses	16	2692596	2883186
Provisions and Contingencies		1044645	883867
TOTAL		12546989	9693825
3. PROFIT/LOSS			
Net Profit/Loss(-) for the year		2519147	2323433
Profit/Loss(-) brought forward		100	100
TOTAL		2519247	2323533
4. APPROPRIATIONS			
Transfer to Statutory Reserves		510000	470000
Transfer to Other Reserves		2009147	1853433
Transfer to Government/proposed dividend		0	0
Balance carried over to balance sheet		100	100
TOTAL		2519247	2323533

Disclosure in financial statements – Notes to Accounts (Excerpts from Schedule 18): (1) CRAR: 13.93% **(2)** Movement of Gross NPAs: **(a)** Opening Balance: Rs. 5708.63 lakh **(b)** Additions during the year: Rs. 4346.46 lakh **(c)** Reductions during the year: Rs. 2318.90 lakh **(d)** Closing Balance: Rs. 7736.19 lakh **(3)** Provision towards Standard Assets: Rs. 3313.87 lakh **(4)** Bank made provision for NPAs over and above the required provision as per IRAC norms. The Provision Coverage Ratio (PCR) stood at 100% as on 31st March 2024. Thus the advances shown in the balance sheet are net of NPA provision of Rs. 7736.19 lakh **(5)** Bank has not drawn any amount from Reserves during the current financial year 2023-24 **(6)** Provision made for income Tax: Rs. 90.02 crore [Deferred Tax Asset of Rs.6.00 crore is availed] **(7)** Business Ratios: **(i)** Interest Income as a percentage to Working Funds : 8.42% (8.08%) **(ii)** Non-interest income as a percentage to Working Funds : 1.13% (1.22%) **(iii)** Cost of Deposits: 6.38% (5.28%) **(iv)** Net Interest Margin : 2.84% (3.49%) **(v)** Operating Profit as a percentage to Working Funds:2.26% (2.48%) **(vi)** Return on Assets: 1.60% (1.80%) **(vii)** Business (Deposits plus advances) per employee: Rs.16.95 crore (Rs. 13.50 crore) **(viii)** Profit per employee : Rs. 0.20 crore (Rs. 0.18 crore) [Figures in brackets pertain to previous year] **(8)** During the year ended with March 2024, no penalty has been levied by RBI **(9)** Priority Sector Lending Certificates (PSLC): **(i)** Bank sold PSLC-Agri of Rs. 1000.00 crore & PSLC-SF&MF of Rs.2500 crore and earned income of Rs. 53.80 crore. **(ii)** Bank purchased PSLC-General of Rs. 1800.00 crore & PSLC-Micro Enterprises of Rs. 400.00 crore at a premium of Rs. 0.46 crore, during FY 2023-24. **Note : (1) The financial statements for FY2024 are audited by Statutory Central Auditors, M/s N G RAO & ASSOCIATES, Chartered Accountants, Hyderabad (2)** The above results have been approved and taken on record by the Board of Directors of the Bank at the meeting held on 24.04.2024 **(3)** The financial results have been prepared in accordance with the Master Direction on 'Financial Statements – Presentation & Disclosures' dated 30.08.2021, issued by RBI and updated as on 01.04.2024(as applicable to RRBs) **(4)** The net profit after tax is arrived at after considering provisions for standard assets and non-performing assets as per prudential norms issued by NABARD, provisions for staff related items and provision for taxes and other necessary provisions

Place : GUNTUR
Date : 20-05-2024

Sd/- K. Pramod Kumar Reddy
Chairman

క్లుప్తంగా

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం



రమాసహిత సత్యనారాయణ స్వామివారికి ఊంజల్ సేవ, పుష్పోత్సవం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక ఆర్టీసీ డిపో వద్ద వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్టు మందిర అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మందిరంలో మంగళవారం విశేష పూజలతో పాటు, ఊంజల్ సేవ, శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారికి పుష్పోత్సవం నిర్వహించామన్నారు.

67 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి



ఆర్ఎస్ ప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం మండలంలో 67 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మండలంలో 79,774 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 52,678 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన ఆర్బీకేల్లో కొనుగోలు శనివారం నుంచి ప్రక్రియ మూసివేస్తామన్నారు. ఈ నెల 23 నుంచి అధిక వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వెంటనే ధాన్యాన్ని విక్రయించాలని, ఆరుతడి పంటలకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విత్తనాల కోసం రైతులు ఆర్బీకే ఇన్చార్జిలను సంప్రదించాలన్నారు. పిల్లిపెసర 14 టన్నులు, జీలుగ 9.5 టన్నులు, జనుము 1.5 టన్నుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవాలని కోరారు.

రావిపాడులో ఘనంగా వెంకన్న కల్యాణం



రావిపాడులో వేంకటేశ్వరుని కల్యాణం నిర్వహిస్తున్న దంపతులు

పెంటపాడు: రావిపాడులోని వెంకయ్యకాలువ వద్ద వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరుని కల్యాణోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి వెంకన్న కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ తంతుకు సంబంధించి ప్రత్యేక పూజలు చేశారు. గత 41 సంవత్సరాలుగా తిరుకల్యాణ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణం అనంతరం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో పరిసర గ్రామాల భక్తులంతా పాల్గొనాలని కోరారు.

నైతికతతో వ్యవహరించాలి

తణుకు టౌన్: ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులను విలువ కట్టే విషయంలో వాల్యూయర్ ఖచ్చితత్వంతో పాటు నైతికతతో మెలగాలని ఇండియన్ బ్యాంక్ విశాఖ జోనల్ మేనేజర్ పీఎస్ఎస్ సుధాకరరావు అన్నారు. మంగళవారం ఇన్స్టిట్యూట్ ఆఫ్ వ్యాల్యూస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తణుకులోని చిట్టూరి హెరిటేజ్‌లో ఐవోవీ విజయవాడ జోన్ చైర్మన్ పి.మురళీ కృష్ణ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరరావు మాట్లాడారు. సీనియర్ వ్యాల్యూయర్స్ ఎస్ రామగోపాల్, ఎస్ సాయి వరప్రసాద్, హైకోర్టు న్యాయవాది ఈఎస్ ప్రసాద్, ఐవోవీ విజయవాడ ప్రధాన కార్యదర్శి పి.మదన్‌మోహన్‌రావు, కోశాధికారి పి.సింగయ్య, వైస్ చైర్మన్లు పి.శ్రీనివాసరాజు, రాజా హెచ్ వెంకట సత్య, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జేహెచ్‌వీపీ ప్రసాద్, ఎస్ శ్రీనివాసరావు, వీఎస్ వాసు, బీఎస్ఎస్ఎన్ మూర్తి బాబు పాల్గొన్నారు.

రేపు అలంపురంలో ఉచిత వైద్య సేవలు

పెంటపాడు: మండలంలోని అలంపురం వెంకటరమణ సేవా చారిటీ ఆసుపత్రిలో ఈనెల 23న ఉదయం 10 గంటలకు పలువురు ప్రముఖ వైద్యులతో ఆరోగ్యసేవలు ఉచితంగా అందించనున్నట్టు ట్రస్టు చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాజమండ్రి రాజానగరానికి చెందిన జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు కాన్సర్, జనరల్ మెడిసన్, కార్డియాలజీ, గైనకాలజీ, చిన్నపిల్లల వ్యాధుల పరీక్షలు, చేస్తారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి కొనసాగే ఈ శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె వ్యాధికి సంబంధించి ఈసీజీ, 2డి ఈకో పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు.

వేడిగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి



పరిమెళ్ల - కె.పెంటపాడు మధ్య మధ్యాహ్నం ఖాళీగా ఉన్న రహదారి



పెంటపాడులో జనసంచారం లేని ఓ వీధి

- భయపెడుతున్న భానుడు
- ఉదయం 10 గంటలకే నిర్మానుష్యంగా రోడ్లు

పెంటపాడు: వేడిగాలులు, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రతాపంతో ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. 45 నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ఇష్టపడటంలేదు. ఒక్కోసారి వాతావరణం చల్లబడినా, తిరిగి యథావిధిగా వేడిగాలులు వీస్తున్నాయి. ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు ఆపసోపాలు పడుతున్నారు. ప్రజలు ఫ్యాన్‌లు, ఏసీలకు పరిమితమవడంతో విద్యుత్ వాడకం పెరిగింది. శీతల పానీయాలు సేవించి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గత రెండు రోజులు నుంచి కురిసిన వర్షాల ప్రభావంతో మంగళవారం తీవ్ర ఉక్కబోత, ఎండ వేడిమితో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అత్యధికంగా 48.5, కనిష్టంగా 26.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం రోడ్లపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. తరచూ మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుని ఉపశమనం పొందాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో పుచ్చకాయలు, తాటిముంజెల వ్యాపారం జోరుగా సాగుతోంది. తాటి ముంజెలు డజను రూ.40 నుంచి రూ.50కు విక్రయిస్తున్నారు.



ప్రత్తిపాడు జాతీయరహదారి





పెంటపాడులో విక్రయానికి సిద్ధంగా ఉన్న పుచ్చకాయలు, తాటి ముంజెలు

ముగిసిన జాజులమ్మ ఆలయ వార్షికోత్సవం

నరసాపురం రూరల్: యర్రంశెట్టిపాలెం గ్రామం పితానిమెరకలో వేంచేసి ఉన్న జాజులమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. రెండురోజులుగా అమ్మ వారి వార్షికోత్సవాలను కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గ్రామదేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు ఆడపడుచులు దూర ప్రాంతాల నుంచి వచ్చారు.అమ్మవారి వార్షికోత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. జాజులమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఏటా దాళ్వా పంటలు చేతికందిన అనంతరం మే నెలలో అమ్మవారి ఉత్సవాన్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

శ్రీవారి ఆలయంలో తులసి బృందార్చన

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక జె.పి రోడ్డు లోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 108 మంది మహిళలచే తులసి మొక్కలతో తులసి బృందార్చన నిర్వహించారు. ఆలయ ఈవో రుద్రరాజు గంగాశ్రీదేవి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీవారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలతో తులసి బృందార్చన, అష్టదళ పాద పద్మారాధన, స్వామివారికి పట్టువస్త్రాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 22న అమ్మవారికి లక్ష కుంకుమార్చన, రథోత్సవం, పుష్పయాగోత్సవం, 23న పూర్ణాహుతి, 25న అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గంగాశ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంతెన రామకుమార్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి తరగతులు



గ్రంథాలయంలో తరగతులకు హాజరైన విద్యార్థులు



అత్తిలి : స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇస్తున్న కోమలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి తరగతులు కొనసాగాయి. వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులకు వినే నైపుణ్యాలు (కథలు), పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లిషు, డాన్స్, పెయింటింగ్, ఆటలు, ఆధ్యాత్మిక విషయాలు, వివిధ సబ్జెక్ట్స్, నీతి కథలను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ప్రత్తి వీరాస్వామి, ఉపాధ్యాయులు ఎస్ సత్యం, వి.రామాంజనేయులు చెప్పారు. గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మరింత మంది విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ

అత్తిలి: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనం, స్టోరీ టెల్లింగ్, స్పోకెన్ ఇంగ్లిష్ అంశాలపై రిసోర్స్ పర్సన్ కె.కోమలి శిక్షణ ఇచ్చారు. పిల్లల్లో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యం, చదివే అలవాటు పెంచడానికి ఈ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో గంథం శేషవేంద్రరావు, ఎం శ్రీదేవి, రాజబాబు, బాలాజీ, గ్రంథపాలకుడు డి.కృష్ణారావు పాల్గొన్నారు.

రెండో రోజుకు 3ఎఫ్ కార్మికుల నిరసన

పెంటపాడు: ప్రత్తిపాడు 3ఎఫ్ కర్మాగార మొండివైఖరిని నిరసిస్తూ చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకొంది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్, కర్రి నాగేశ్వరరావు తదితరులు మట్లాడుతూ 3 ఎఫ్ యాజమాన్యం కార్మికుల నూతన వేతన ఒప్పందం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఈ విషయంపై పలు దఫాలుగా చర్చలు జరిగినా 14 నెలలు కాలయాపన చేశారని ఆరోపించారు. దీనిపై లేబర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి అమలు చేసుకొంటున్న వేతన ఒప్పందం పట్ల యాజమాన్యం శ్రద్ధ వహించాలని కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరి విడానాడకపోతే రానున్న రోజులలో పెద్ద ఎత్తున సమ్మె చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శిరపరపు రంగారావు, పట్టణ కార్యదర్శి కర్రెడ్ల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు జవ్వాది శ్రీను, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.గణేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు 3ఎఫ్ కర్మాగారం వద్ద దీక్ష చేస్తున్న కార్మికులు

స్పర్శ లేని రాగి రంగు మచ్చలను అశ్రద్ధ చేయొద్దు

పాలకొల్లు అర్బన్: మండలంలోని గవరపేటలో ఒక రోగి శరీరంపై రాగిరంగు మచ్చలున్న కొత్త కేసును గుర్తించి మందులు అందించినట్లు డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ చెప్పారు. మంగళవారం గ్రామంలో పలువురుకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో ఒక రోగి శరీరంపై స్పర్శలేని, తిమ్మిరితో ఉన్న మచ్చలు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీన్ని హ్యాన్సన్స్ వ్యాధిగా పిలుస్తారన్నారు. ఇది మైకో బాక్టీరియమ్ లేప్రి అనే సూక్ష్మ క్రిమి ద్వారా శరీరంలో ప్రవేశిస్తుందన్నారు. ఇది 5 నుంచి 10 ఏళ్ల కాలంలో ఎప్పుడైనా రోగం బయట పడి నరాలపై పనిచేసి రోగిని వికలాంగులుగా చేస్తుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఎండీటీ మందులతో వ్యాధి పూర్తిగా నయం అవ్వడ మే కాకుండా వికలాంగులుగా మారకుండా నివారిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ శరీరంపై స్పర్శలేని రాగిరంగు గల మచ్చలు కనిపిస్తే ఆ ప్రాంతంలోని ఏఎన్ఎం, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్‌ని సంప్రదించాలన్నారు. వ్యాధి తీవ్రత ఆధారంగా 6 నెలలు నుంచి 12నెలలపాటు మందులు వాడి వ్యాధిని నివారించుకోవాలని సూచించారు. డీపీఎంవో జక్కంపూడి రాంప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఏఎన్ఎం కనకదుర్గ, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.



రోగిని పరీక్షిస్తున్న మెడికల్ ఆఫీసర్ అడ్డాల ప్రతాప్‌కుమార్

వైభవంగా సోమాలమ్మ జాతర

పాలకోడేరు: స్థానిక రాజు కాలువ గట్టు ప్రాంతంలో స్వయంభుగా వెలసిన సోమాలమ్మ అమ్మవారి 35వ జాతర మహోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లి సోమాలమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలకు 487 మంది హాజరు



పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఈఏపీ సెట్ పరీక్షల్లో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ వాసవి కళాశాల పరీక్షా కేంద్రంలో ఉదయం నిర్వహించిన పరీక్షకు 249 మందికి 243 మంది, సాయంత్రం నిర్వహించిన పరీక్షకు 249 మందికి 244 మంది విద్యార్థులు హాజరైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర రత్నాకర్ రావు తెలిపారు. పరీక్షా కేంద్రం కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్, టీసీఎస్ ప్రతినిధులు పరీక్ష తీరును పర్యవేక్షించారు.

రాచర్ల చెరువు శుభ్రత పనులు



రాచర్ల చెరువులో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

పెంటపాడు: రాచర్ల గ్రామ పంచాయతీ మంచినీటి చెరువు శుభ్రత పనులు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ పనులు పంచాయతీ సర్పంచ్ వాకా దుర్గాభవాని, కార్యదర్శి బేగ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ చెరువు నీటిపై తెట్టుగా తేలడం కలుషితం కాదని తాగునీరు స్వచ్ఛతలో మార్పు లేదని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ప్రశాంత్ తెలిపారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక పాతూరు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకులు అగ్నిహోత్రం సుందర రామానుజాచార్యులు తెలిపారు. ఆలయంలో ఈ నెల 19 ఆదివారం నుంచి స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

పూడుకుపోయిన డ్రెయిన్

నరసాపురం: పట్టణంలోని రాయిపేటలో ఆంధ్రా బ్యాంక్ రోడ్డులోని డ్రెయిన్ పూడుకుపోయి మురుగుపారడంలేదు. డ్రెయిన్ నుంచి దుర్గంధం వెదజల్లడంతో అటుగా వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయిన్‌ను శుభ్రం చేసి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

23 నుంచి శ్రీనివాస కల్యాణోత్సవాలు

పెంటపాడు: తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో ఈనెల 23 నుంచి ఐదు రోజుల పాటు సాయిబాబా ఆలయం వద్ద వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీనివాస కల్యాణ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు పాకలపాటి జలంధరరావు, లక్ష్మి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభ సూచికగా మంగళవారం పందిరిరాట ముహూర్తం, పసుపు కొట్టడం, విఘ్నేశ్వరపూజ తదితర కార్యక్రమాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 23న తెల్లవారు జామున ఆలయంలో స్వామివారికి మంగళస్నానాలు, పంచామృత అభిషేకాలు, తులసీ దళ పూజలు, అష్టోత్తర శత నామావళి తదితర పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం శ్రీనివాస మహిళభజన సమాజం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర గానామృతం, నిత్య కార్యక్రమాలు, భారీ అన్నసమారాధన తదితర పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులు, సాయి శ్రీనివాస భజన సమాజం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



పందిరి రాట ముహూర్తం చేస్తున్న భక్తులు

అందుబాటులో గోనె సంచులు

యలమంచిలి: దాళ్వా పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి శింగలూరి దేవి చెప్పారు. యలమంచిలి మండలంలో దాళ్వా పంటకు 5,513 ఎకరాల్లో వరి సాగు చేయగా ఇంత వరకు 5,110 ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయన్నారు. ఈ ఏడాది 18,331 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. ఈ ధాన్యానికి 4,57,648 గోనె సంచులు కావలసి ఉండగా ఇంత వరకు 3,28,750 గోనె సంచులు వచ్చాయన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల ద్వారా 10,300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు ఆమె చెప్పారు. మిగిలిన ధాన్యానికి అవసరమైన గోనె సంచులు రైతు భరోసా కేంద్రాల వద్ద సిద్ధంగా ఉన్నాయని ఆమె వివరించారు.



యలమంచిలిలో ధాన్యం సేకరణను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి శింగలూరి దేవి

వాతావరణ మార్పులతో ఆందోళన

మొగల్తూరు: నాలుగు రోజులుగా పగలు ఎండలు, రాత్రి సమయంలో ఆకాశం మేఘావృతం కావడంతో వరి, మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మొగల్తూరు మండలంలో సుమారు 1,191 ఎకరాల్లో వరి సాగు చేశారు. మాసూళ్లు పూర్తయిన రైతులు ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకున్నారు. మొగల్తూరు, రామన్నపాలెంలో ఇంకా 70 ఎకరాల్లో పండిన ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకోవాల్సి ఉంది. రాత్రి సమయంలో వర్షం కురిస్తే చేలల్లోని వరి పనలు తడిసి పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వారం రోజుల పాటు వర్షాలు కురవకుండా ఉంటే గట్టెక్కుతామని వరి, మామిడి రైతులు పేర్కొంటున్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

పాలకొల్లు అర్బన్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిని బట్టి 2019కి కన్నా 2024లో వైఎస్సార్ సీపీకి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభంజనం సృష్టించబోతోందని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పిట్టా రాజ్‌కుమార్ మంగళవారం జోస్యం చెప్పారు. పోలైన మొత్తం ఓట్లలో 70 శాతం మహిళలు వైఎస్సార్ సీపీకి ఓటు వేశారని స్పష్టమవుతోందన్నారు. మొత్తం ఓట్లలో 40 శాతం మంది పురుషులు వైఎస్సార్ సీపీకి ఓటు వేశారని సర్వే ఫలితాలను బట్టి తెలుస్తోందన్నారు. గ్రామీణ ఓట్లలో 65శాతం వైఎస్సార్ సీపీకి, పట్టణ ప్రాంతంలో 30మంది వైఎస్సార్ సీపీకి ఓటు వేశారన్నారు. దీన్ని బట్టి సీఎంగా రెండోసారి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పగడాల హారిక D/o సూర్యనారాయణ అను నేను తాడేపల్లిగూడెం నివాసిని నాకు పాస్‌పోర్ట్ కలదు.దాని నెంబరు T0939633 నేను మా నాన్న గారు మాధవరం బైక్ పై వెళ్ళుచుండగా MISS అయ్యినది. దొరికిన వారు దయతో 8500814033 నెంబరుకి తెలుపగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

పగడాల సూర్యనారాయణ S/o రామకోటేశ్వరరావు అను నేను తాడేపల్లిగూడెం నివాసిని నాకు పాస్‌పోర్ట్ కలదు.దాని నెంబరు T0939634 నేను నా పాస్‌పోర్ట్‌ను బైక్‌లో పెట్టుకొని మాధవరం వెళ్ళుచుండగా MISS అయ్యినది. దొరికిన వారు దయతో 8500814033 నెంబరుకి తెలుపగలరు.

గ్రామాల్లో జల్లెడ పడుతున్న పోలీసులు

- ముమ్మరంగా కార్డన్ సెర్చ్
- పత్రాలు లేని వాహనాల స్వాధీనం

పెనుగొండ: గ్రామాల్లో పోలీసుల హడా వుడి ప్రజలకు దడ పుట్టిస్తుంది. ఎన్నడూ లేని విధంగా కార్డన్ సెర్చ్ పేరుతో పోలీ సులు గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. దీంతో ప్రజలు హడలిపోతున్నారు. తెల్లవారక ముందే పోలీసులు ఇంటి ముందు ప్రత్యక్ష మవుతుండడంతో ఏమి జరిగిందోనంటూ బేజారెత్తిపోతున్నారు. కొత్త ఒరవడికి పోలీసులు శ్రీకారం చుట్టడంతో ఉదయం గ్రామాలు బోర్డర్లను తలపిస్తున్నాయి. ఎన్నికలు పూర్తి కావడంతో రాయలసీమ వంటి ప్రాంతాల్లో అల్లర్లు జరగడం, ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో శాంతి భద్రతలను కాపాడడం కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు కార్డన్ సెర్చ్ ప్రారంభించారు. దీని ప్రకారం ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో అకస్మాత్తుగా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని, ఎటువంటి సమాచారం బయటకు పొక్క కుండా ముందు జాగ్రత్తలు తీసుకొని ఒక్కసారిగా తెల్లవారు జాం నుంచే ప్రతీ ఇంటిని జల్లెడ పడుతున్నారు. ఎవరైనా కొత్తవారు ఆ ప్రాంతానికి వచ్చారా?, వస్తే ఎందుకు వచ్చారు? వారు ఏ వాహనాల్లో వచ్చారు వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. దీంతో పాటు వారి వద్ద అక్రమంగా మందు గుండు సామగ్రి ఉన్నా, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. తొలుత పెనుగొండ సర్కిల్ పరిధిలోని చెరుకువాడలో కార్డన్ సెర్చ్ ప్రారంభించారు. దీంతో ప్రజలంతా ఉలిక్కిపడ్డారు. ప్రతి వీధిలోనూ పోలీసుల పహారా నిర్వహించి, అనుమానాస్పదంగా ఉన్న ఇళ్లను తనిఖీ చేశారు. దీంతో పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకూ పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వందలాది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి ధ్రువీకరణ పత్రాలు చూపిస్తే వాటిని తిరిగి అప్పగిస్తామన్నారు. పాత నేరస్తులపై మరింత నిఘా పెంచారు. ఓట్ల లెక్కింపు వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని పోలీసు అధికారులు ప్రకటించారు.



పెనుగొండలో కార్డన్ సెర్చ్‌పై ఆదేశాలు ఇస్తున్న సీఐ రజనీకుమార్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామా ల్లో కార్డన్ సెర్చ్ నిర్వ హిస్తున్నాం. అసాంఘి క కార్యక్రమాలకు చెక్‌చెప్పడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఓట్ల లెక్కంపువరకూ శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని గ్రామాల్లోనూ ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తాం.

– నక్కా రజనీకుమార్, సీఐ, పెనుగొండ

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

తాడేపల్లిగూడెం
90102 23729
90100 68395
63097 62918

తణుకు
90108 43311
90100 51493

Office mail : tpgadvt@gmail.com